# వాస్తవం

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఆదివారం 02.11.2025







## మెట్రో టైమింగ్స్ సవరణ



**హైదరాబాద్:** హైదరాబాద్ మెట్రో అధికారులు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మెట్రో ప్రయాణ సమయాల్లో సవరణ చేసినట్లు ప్రకటించారు. పొడిగించిన ప్రయాణ వేళల ప్రకారం వారంలోని అన్నిరోజుల్లో, అన్ని టెర్మినల్ స్టేషన్ల నుంచి మెట్రో సేవలు ఉదయం 6:00 గంటల నుంచి రాత్రి 11:00 గంటల వరకు నడుస్తాయని పేర్కొన్నారు. పొడిగించిన ప్రయాణ వేళలు నవంబరు 3వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని మెట్రో ప్రయాణికులు గమనించాలని సూచించారు. ప్రయాణికులు తమ ప్రయాణానికి అనుగుణంగా ప్లాన్ చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు మెట్రో అధికారులు ప్రకటన విడుదల చేశారు.

### కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి

## ఆలయంలో విషాదం

### తొక్కిసలాటలో 9 మంది దుర్మరణం



**శ్రీకాకుళం:** శ్రీకాకుళం కాశీబుగ్గ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఉదయం విషాదం చోటుచేసుకుంది. ఏకాదశిని పురస్కరించుకుని భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలి రావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో 9 మంది దుర్మరణం పాలయ్యారు. పలువురు గాయపడ్డారు. గాయపడిన వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. భక్తుల తాకిడికి రెయిలింగ్ ఊడిపోయి పలువురు కిందపడటంతో తొక్కిసలాట జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

## నేడు ఎల్‌వీఎం 3 ఉపగ్రహం లాంచింగ్

### శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో ఛైర్మన్ నారాయణన్



**అమరావతి :** భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ అత్యంత బరువైన కమ్యూనికేషన్ ఉపగ్రహం సీఎంఎస్-3ను నేడు నింగిలోకి పంపనున్నది. ఇండియన్ నేవీ కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉపగ్రహాన్ని నింగిలోకి పంపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఏపీలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగించనున్నారు. దీని బరువు దాదాపు 4,400 కిలోల వరకు ఉంటుంది. ఇస్రో తొలిసారిగా భారీ బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌ను భూస్థిర బదిలీ కక్ష్యలోకి ప్రవేశపెట్టనుండడం విశేషం. వాయిస్, డేటా, వీడియో లింక్‌ల కోసం సీ, ఎక్స్‌టెండెడ్ సీ, క్యూ-బ్యాండ్స్‌లో కమ్యూనికేషన్ సేవలు అందుబాటులోకి వస్తాయి. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ నారాయణన్ శనివారం ఇస్రో బృందంతో కలిసి తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఎల్‌వీఎం-3, సీఎంఎస్ 3 మిషన్ నమూనాను శ్రీవారి పాదాల చెంత (మిగతా 4లో)



### బీజేపీ, బీఆర్ఎస్‌లది

# కుమ్మక్కు రాజకీయం

### ➤ వారి మధ్య రహస్య ఒప్పందం



**బీఆర్ఎస్, బీజేపీ** మధ్య రహస్య ఒప్పందం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేంద్రంలో బీజేపీకి, రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ఓట్లు వేయించడమే ఆ ఒప్పందమ న్నారు. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్‌లో బీజేపీ తమ డిపాజి ట్ పోగొట్టు కొని బీఆర్ఎస్‌ను గెలిపించే ప్రయత్నం చేస్తోందన్నారు. మొదటి రోజు కేటీఆర్, రెండోరోజు కిషన్‌రెడ్డి మాట్లాడతారని, వీరిద్దరికీ ఫామ్‌హౌజ్‌లో కూర్చున్నా యన నీతులు చెబుతున్నారని తెలిపారు. వీరి కుమ్మక్కు రాజకీ యాలపై ప్రజలు ఆలోచన చేయాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా శనివారం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌తో కలిసి నగరంలోని బోరబండ, ఎర్రగడ్డలో సీఎం రేవంత్‌రెడ్డి రోడ్ షో నిర్వహించారు.

- డిపాజిట్ పోగొట్టుకునైనా బీఆర్ఎస్‌ను గెలిపించాలని బీజేపీ యత్నం
- కేసీఆర్-మోదీ ఓవైపు.. రాహుల్-రేవంత్ మరోవైపు
- జూబ్లీహిల్స్‌లో సమస్యలకు కారణం బీఆర్ఎస్సే
- మైనారిటీల గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు
- జూబ్లీహిల్స్‌కు కిషన్‌రెడ్డి ఎన్ని నిధులు తెచ్చారు?
- కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి
- మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది
- జూబ్లీహిల్స్ ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి

➤ వివరాలు.. 12లో..

# విభజన రాజకీయాలు.. నకిలీ జాతీయవాదం

### ఎన్డీయేపై ప్రియాంక గాంధీ మండిపాటు

**పాట్నా:** బిహార్‌లో ఎన్డీయే ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా విమర్శలు గుప్పించారు. నిరుద్యోగం, వలసలు వంటి వాస్తవ సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు విభజన రాజకీయాలు, నకిలీ జాతీయవాదాన్ని ఎన్డీయే ప్రచారం చేస్తోందని అన్నారు. బెగుసరాయ్‌లో తన తొలి ప్రచార ర్యాలీలో శనివారం నాడు ఆమె మాట్లాడుతూ, బిహార్‌లో డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఎక్కడుందని ప్రశ్నించారు. 'బీహార్‌లో డబుల్ ఇంజన్ లేదు. ఒకే ఇంజన్ ఉంది. ప్రతీదీ ఢిల్లీ నుంచి నియంత్రిస్తున్నారు. మిమ్మల్ని కానీ, మీ ముఖ్యమంత్రి నితీష్ కుమా ర్‌ను కానీ గౌరవించినట్టు మీరు ఎప్పుడైనా విన్నారా?' అని సభికులను ఉద్దేశించి ప్రియాంక ప్రశ్నించారు. మొదట విభజన రాజకీయాలు చేశారని, సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేక పోవడంతో ఇప్పుడు ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని తప్పుపట్టారు. ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై బీజేపీని విమర్శిస్తూ, ఎస్ఐఆర్‌తో బిహార్‌లో 65 లక్షల ఓటర్లను తొలగించారని అన్నారు. ఎస్ఐఆర్ నిర్వహించడం ద్వారా ప్రజల హక్కులను ఎన్డీయే ప్రభుత్వం బలహీనపరిచిందని మండిపడ్డారు.,



## ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్

### గందరగోళం సృష్టించేందుకే సీఎం వ్యాఖ్యల వక్రీకరణ: దుద్దిళ్ల



12

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మెజారిటీని పెంచుకునేందుకు కాంగ్రెస్ పనిచేస్తుంటే.. బీజేపీ, బీఆర్ఎస్ మాత్రం తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు పోటీ పడుతున్నాయని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ధ్వజమెత్తారు. స్వార్థ రాజకీయాల కోసం బీఆర్ఎస్, బీజేపీ అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి కాంగ్రెసపై దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు.

# పత్తికొనుగోలును తక్షణమే ప్రారంభించాలి

**తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్ మాదిగ**
**డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**



**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

గత నెల 21 నుంచి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోళ్లు ప్రారంభం అవుతాయని చెప్పిన అధికారులు నేటికి కుడా అమలు కాకపోవడం వలన పత్తిపంట అమ్మకంలో రైతులు దళారుల చేతిలో మోస పోతున్నారని శనివారం నాడు జాలిగామ వాసవి కాటన్ మిల్‌ను సందర్శించిన సందర్భంగా ప్రభుత్వానికి తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి ప్రకోపంతో పత్తి పంటలు దిగుబడి తగ్గి తీవ్ర నష్టాల్లో ఉన్నా రైతులు పండిన కొద్దిపాటి పంటను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం, అధికారులు నిబంధనల పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్య క్తం చేశారు. అధికారులు తక్షణమే దిగివచ్చి పత్తి కొను గోలను ప్రారంభించాలన్నారు. సీసీఐ కొనుగోళ్లలో దళా రులు ప్రవేశించకుండా చూడాలన్నారు. సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు లేకపోవడం వలన పత్తి పంటను దళా రులకు 6000 నుండి 6500కు మాత్రమే అమ్ముకొవ టం వలన ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అడ్డిపావుశేరుకు అమ్ముకుంటున్నారన్నారు. జిల్లాలో పత్తి కొనుగోలు సీజన్ ప్రారంభమైన సీసీఐ కొనుగోలు కేం ద్రాలు ప్రారం భం కాకపోవడం వలన రైతులకు మద్దతు ధరలు దక్కని పరిస్థితి నెలకొందన్నారు. దీం తో తమ పత్తి పంట అమ్ముకోవాలనుకునే రైతులు వ్యా పారులు, దళారులే దిక్కుగా మారారు. సీసీఐ నిబంధన ప్రకారం 12 శాతం కంటే ఎక్కువ తేమ ఉండే పత్తిని కొనుగోళ్లకు అనుమ తివ్వరు. అయితే ఇది గతంలో 16 శాతం వరకు అను మతి ఉండేదన్నారు. పత్తి రైతులను ఇబ్బంది పెడుతున్న వారిపై చర్యతిసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



## సలాబాత్పూర్ ఆలయానికి పాదయాత్రగా వెళ్లిన భక్తులు

**వాస్తవం : మద్నూర్:**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రం నుండి స లాబాత్పూర్ ఆంజనేయ స్వామి ఆలయానికి ప్రభాత్ ఫేరి భక్తులు శనివారం తెల్లవారుజామున పాదయా త్ర గా వెళ్లారు. ముందుగా రాష్ట్ర సరిహద్దుల్లో గల శివా లయానికి వెళ్లి కార్తీక దీపాలు వెలిగించి హారతీ చేపట్టా రు. అనంతరం అంజనేయ స్వామి ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత సామూహి కంగా హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అ నంతరం హారతీ మహోత్సవం చేపట్టారు. ప్రతి సం వత్సరం కార్తీకమాసంలో ప్రభాత్ ఫేరి బృందం భజ నలు చేస్తూ సలాబాత్పూర్ హనుమాన్ మందిరానికి వెళ్లడం ఆనవాయితీగా వస్తోందని భక్తులు తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తుల పాల్గొన్నారు.

## అక్టోబర్ నెల బొగ్గు ఉత్పత్తి,రవాణా వివరాలను వెల్లడించిన ఆర్జి త్రీ ఇంచార్జ్ జి.ఎం,ఎపిఎ జిఎంలు

**వాస్తవం:రామగిరి**

అక్టోబర్ నెల బొగ్గు ఉత్పత్తి,రవాణా వివరాలను రామ గుండం-3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ సి.హె చ్.వెంకటరమణ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలి యజేశారు.వారు మాట్లాడుతూ అక్టోబర్ నెలలో రామ గుండం-3 ఏరియాకు నిర్దేశించిన 5.70 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.72 లక్షల టన్నులు అనగా 65 శా తం బొగ్గు ఉత్పత్తితో పాటు,నిర్దేశించిన 11.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి (మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 21.64 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 188 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 4.93 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగింద న్నారు.తదుపరి గనుల వారిగా ఉత్పత్తి వివరాలను తెలి యజేస్తూ అక్టోబర్ నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 3.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను,1.51 లక్షల ట న్నులు అనగా 47 శాతం,ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.50 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.20 లక్షల ట న్నులు అనగా 88 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరి గిందన్నారు.అనంతరం అక్టోబర్ నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనే జర్ కొలిపాక నాగేశ్వర రావు శనివారం ఒక ప్రకటన





ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ అడ్రి యాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కు అక్టోబర్ నెలలో నిర్దేశించిన 1.63 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.14 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. ఉద్యో గులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సంస్థ నిర్దేశిం చిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాల ని అన్నారు.భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి,రవాణా చేయడానికి తగిన చర్యలు తీసు కుంటూ విధులు నిర్వహించాలని కోరారు.వర్షాలకు అనుగుణంగా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.



**పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా**

## టీకాలు వేయించాలి

**వాస్తవం : గోదావరిఖని**

రామగుండం కార్పొరేషన్‌లోని పశువులకు ఉచిత గా లికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇప్పటివరకు 1350 పశువులకు వేసినట్లు, గోదావరిఖని పశు వైద్యశాల అ సిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీదేవి తెలిపారు.ఈ సందర్భం గా,డాక్టర్ మాట్లాడుతూ.... వ్యాధి ప్రధానంగా వ్యాధి గ్రస్త జీవాల నుండి ఆరోగ్యంగా ఉన్న జీవాలకు ఈ వ్యాధి సోకుతుంది,ఈ వ్యాధికి కారణమైన వైరస్, వ్యాధి గస్తా జీవాల లాలాజలంలో విసర్జితాలలో ఉంటుందని పశువులు రవాణా చేసే సమయంలో కూడా ఈ వ్యా ధి వ్యాపిస్తుందని తెలిపారు. మూడు నెలల పైన ఉన్న అన్ని పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయం చాలన్నారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని పశువైద్య శాల సహాయకుడు జి వేణు ,గౌతమ్ నగర్ గోశాల సహాయకులు లక్ష్మయ్య, రవి ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 108వాహనంలో సుఖ ప్రసవం

**వాస్తవం:చెన్నూర్ ఆర్సి**

కోటపల్లి మండలం సిర్సా గ్రామానికి చెందిన బోల్ల రజిత నిండు గర్భిణీ పురిటి నొప్పులతో బాధపడు తుండగా గ్రామస్తులు శుక్రవారం అర్ధరాత్రి 108 అం బులెన్స్ వాహనానికి సమాచారం అందించారు. సమా చారం అందుకున్న 108 వాహన సిబ్బంధి గ్రామానికి చేరుకొని చెన్నూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించే సమ యంలో పురిటినొప్పులు తీవ్రం కావడంతో వాహనానికి రోడ్డు పక్కన సురక్షిత ప్రదేశంలో ఆపి 108 రాష్ట్ర ప్రధాన కార్యాలయం ఉన్నత వైద్యులతో చరవాణి తో సంప్రదిస్తూ వైద్యుల సలహా సూచన మేరకు లింగన్నపే ట గ్రామ సమీపంలో 108 అంబు లెన్స్ వాహనంలో సుఖ ప్రసవం నిర్వహించా రు. పండంటి బాబును



జన్మించారు తల్లి బాబు క్షేమంగా ఉన్నారని మెరుగైన వైద్య చికిత్సా కొరకు చె న్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఈఎంటి సాహిర్ పాషా పైలెట్ ఫరీద్ అహ్మద్ తెలిపారు.

SRK
GREEN ENERGY

# విద్యార్థులకు విజిలెన్స్ అవేర్నెస్‌పై అవగాహన

**వాస్తవం:పెద్దపల్లి ఆర్ సీ:**
పెద్దపల్లి పట్టణంలోని శ్రీ అరబిందో కాకతీయ సెకండరీ పాఠశాలలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారిచే విజిలెన్స్ అవేర్నెస్ వీక్ లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు విజిలెన్స్ అవేర్నెస్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి లోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ పాఠశాల పూర్వ విద్యార్థి ఈశ్వరోజు శ్రీపతి చారి మాట్లాడుతూ అవినీతి వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు విజిలెన్స్ అవేర్నెస్ వీక్ గా దేశవ్యాప్తంగా నిర్వహించబడుతుందని అన్నారు.ఈ ఏడాది ఈ కార్యక్రమం ఒక ముఖ్య ఉద్దేశం నిఘా మన అందరి బాధ్యత అనే థీమ్ పై నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అవినీతి రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని,. అవినీతికి వ్యతిరేకంగా, నిజాయితీ పారదర్శకత జవాబు తారితనం వంటి నైతిక విలువలను విద్యార్థి దశ నుండే పెంపొందించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుచే ప్రతిజ్ఞ చేయించారు.



ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ సుధాకర్ మాట్లాడుతూ ఇంత చక్కటి అవగాహనా కార్యక్రమం మన పాఠశాల పూర్వ విద్యార్థిగా తాను చదివిన పాఠశాలలో నిర్వహించడం ఎంతో అదృష్టం అని,విద్యార్థులందరు తనను మార్గదర్శి గా తీసుకొని ఉన్నతశిఖరాలకు ఎదగాలని అన్నారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ ఆర్.వి రమణారావు పంజాబ్ నేషనల్ బ్యాంక్ పెద్దపల్లి బ్రాంచ్ మేనేజర్ శ్రీపతి చారీ ని అభినందించారు.ఈ కార్యక్రమం లో డైరెక్టర్ మణి,విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు, సిబ్బందికి అభినందనలు

**14 నెలల్లో 1200 డెలివరీలు**
**సహజ కాన్పులు 349**
**వేములవాడ ఏరియా ఆసుపత్రి**
**సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య**

**వాస్తవం: వేములవాడ**



వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు, సిబ్బందిని వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య అభినందించారు.ఈ సందర్భంగా డాక్టర్ పెంచలయ్య శనివారం మాటాడుతూ...దవాఖానలో గత నెల అక్టోబర్లో 105 కాన్పులు జరిగాయని, గత ఏడాది ఆగస్టు నుంచి ఇప్పటివరకు 1200 కాన్పులు జరగగా, అందులో 349 సాధారణ కాన్పులు ఉన్నాయని వెల్లడించారు. గైనకాలజిస్ట్ డాక్టర్లు, మత్తు వైద్యులను, కాన్పుల వార్డు సిబ్బందిని, పిల్లల వైద్యులను సన్మానించి అభినందనలు తెలిపారు. వైద్యులు లేని సమయంలో గైనిక్ వైద్యులను కేటాయించి సహకరించిన జిల్లా కలెక్టర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆసుపత్రి అభివృద్ధికి సహకరిస్తున్న కమిటీ చైర్మన్ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ ఆసుపత్రి కి అవసరమైన దాదాపు కోటి ఎనభై లక్షల రూపాయలు విలువ చేసే పరికరాలు అందజేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దవాఖానలో అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మంత్రి కృషితో రెండు గ్రామాల రోడ్లకు 1,45 కోట్లు మంజూరు

**హర్షిస్తున్న గ్రామస్తులు**

**వాస్తవం: అందోల్:** మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషితో ఆందోల్ మండలంలోని పలు గ్రామాలకు మోక్షం లభించింది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇటీవల పలు కార్యక్రమాలలో మారుమూల గ్రామాలకు సైతం బీటీ రోడ్లు వేస్తామని ప్రకటించి కొద్దిరోజులు కాకముందే అందోల్ మండలంలోని కిచ్చన్నపల్లి, దానపల్లి రోడ్డుకు మోక్షం లభించింది. గత కొన్ని సంవత్సరాలుగ ఆ రెండు గ్రామాలకు బీటీ రోడ్డు సక్రమంగా లేక గ్రామస్తులు ఎన్నో అవస్థలు పడ్డారు. ద్విచక్ర వాహనాలు వెళ్ళ డానికి సైతం ఇబ్బందిగా ఉండగా విషయం తెలుసుకున్న మంత్రి దామోదర్ ఈ రెండు గ్రామాలకు కోటి 45 లక్షలు మంజూరు చేశారు. దీంతో కిచన్నపల్లి, దానపల్లి ,గ్రామాలకు బీటీ రోడ్డు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. దీనికి రెండు గ్రామాల ప్రజలు మా అవసరం దృష్టిలో ఉంచుకొని రోడ్డు మంజూరు చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహకు వారు కృతజ్ఞతలు తెలుపుతున్నారు, ఇలాగే మండలంలోని అన్ని గ్రామాలలో పాడైపోయిన రోడ్లను మంజూరు చేయాలని వారు మంత్రిని కోరుతున్నారు.





# పంట నష్టంపై క్షేత్ర పరిశీలన

**వాస్తవం: సిరిసిల్ల**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారీ వర్షాలకు వరి పొలాలకు జరిగిన నష్టానికి ప్రభుత్వం పరిహారం అందించాలని హ్యూమన్ రైట్స్, అవినీతి నివారణ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి పంజా బాలరాజు కోరారు. హ్యూమన్ రైట్స్, యాంటీ కరప్షన్ అసోసియేషన్ నేషనల్ చైర్మన్ దేవానంద్ నాయుడు, నేషనల్ సెక్రటరీ భూక్యా శ్రీనివాస్, నేషనల్ వెల్ఫేర్ సెక్రెటరీ ఆకుల చందు, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ తిరుపతి రెడ్డి లు ఆదేశాల మేరకు ఇటీవల కురిసిన భారీ వర్ష నేపథ్యంలో చాలావరకు పంట తీవ్ర నష్టం జరిగిందని తెలుసుకుని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని హ్యూమన్ రైట్స్, అవినీతి నివారణ సభ్యులు పంట పొలాల క్షేత్రాలను శనివారం పరిశీలించారు. పంట నష్టం జరిగిన రైతులకు ప్రభుత్వం తరపున నష్టపరిహారంఎకరానికి 50వేల రూపాయలు ఇవ్వాలని, తడిసిన పంట ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా హ్యూమన్ రైట్స్ సభ్యులు జిల్లా అధ్యక్షులు పోచనేని ఎల్ల యాదవ్, జిల్లా ఇంచార్జి పంజా బాలరాజు, జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి మహిపాల్, డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి దావీద్, శరత్, శ్రీనివాస్,తిరుపతి,రాము పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక ఇవ్వాలి

**ఇంచార్జి జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్**




**వాస్తవ: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**
మొంథా తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ ఆదేశించారు. ఇటీవల మొంథా తుఫాన్‌తో జిల్లాలో జరిగిన నష్టం అంచనాలు రూపొందించడంపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్ డి ఒలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఈఈ ఆర్అండ్ బి నరసింహాచారి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్, సెస్ ఎండి భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

SRK GREEN ENERGY

# నేడు ఎల్‌వీఎం 3 ఉపగ్రహం లాంచింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మొక్కులు చెల్లించుకున్నా రు. ఈ సందర్భంగా ఆయన మీడి యాతో మా ట్లాడారు. ఆదివారం ప్రయోగనించనున్న బహు బలి రాకెట్ అని తెలిపారు. భారత్ కమ్యూనికే షన్ల వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ఈ ప్ర యోగం ఎంతగానో ఉపయోగపడుతుందని వెల్లడిం చారు.

## మద్నూర్ నుంచి శబరీమలకు పాదయాత్రగా వెళ్లిన అయ్యప్ప స్వాములు



వాస్తవం : మద్నూర్:
కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రం నుంచి శబ రిమలకు శనివారం పాదయాత్రగా అయ్యప్ప స్వాము లు తరలి వెళ్లారు. కర్లవార్ రాజు స్వామి, వంకాయ ల్వార్ తుకారం, కొండావార్ గోవింద్ (పెద్ద తడ్గూర్) శబరీమలకు పాదయాత్రగా బయలుదేరారు. అంతకు ముందు పాత బస్టాండ్ హనుమాన్ మందిరం వద్ద గ్రామస్థులు పాదయాత్ర స్వాములకు ఘనంగా సన్మా నించారు. 45 రోజుల పాటు 1600 కిలో మీటర్లు పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వద్దే గంగాధర్, రచ్చ కుషాల్ పాల్గొన్నారు.

## ఘనంగా త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి

# జన్మదిన వేడుకలు

రైతుల సహాయార్థం లక్షా నూట పదహారు రూపాయల



నిధుల సేకరణ

వాస్తవం: శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని మియాపూర్ త్రివేణి స్కూల్ ప్రాంగణంలో విద్యార్థుల కేరింతలు, కోలాహలం మధ్య పండుగ వా తావరణంలో త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. రైతుల సహా యార్థం నిధుల సేకరణ కార్యక్రమం ద్వారా 1,00, 116/- రూపాయలు సేకరించారు. త్రివేణి విద్యాసంస్థల అన్ని బ్రాంచీలలోని ఉపాధ్యా యులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

SRK
GREEN ENERGY

# ఈ నెల 15న ప్రత్యేక లోక్ అదాలత్

జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్

వాస్తవం: సిరిసిల్ల





ఈ నెల 15 న నిర్వహించే లోక్ అదాలత్ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయ సేవాదకర సమస్త కార్యదర్శి రాధిక జైస్వా ల్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికర సం స్థ, హైదరాబాద్ ప్యాట్రన్ ఇన్ చీఫ్ ఆదేశాల మేరకు ఈ నెల 15 న తెలంగాణలోని అన్ని కోర్టులలో ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. రా ష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఎన్ ఐయాక్ట్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, కుటుంబ తగాదాలు, మోటార్ వాహనాల కేసులు, పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులు, బ్యాంక్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సా రించి మరిన్ని పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ఏ ర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మొదటి అద నపు జిల్లా, సెషన్స్ జడ్జి బి పుష్పలత సూచనల మే రకు జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి రాధిక జైస్వా ల్, న్యాయమూర్తులు కె సృజన, జి మేఘనలు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పోలీసు అధికారులతో శనివారం ప్రత్యేక లోక్ అదాలత్ పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎక్కువ కేసుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమా వేశంలో సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జె శ్రీని వాసరా వు,లోక్ అదాలత్ సభ్యులు చింతోజి భాస్కర్ పాల్గొన్నారు.

# ప్రాణం ఖరీదు 7లక్షలా?

ఉన్నోనికి ఓ న్యాయం..లేనోనికి ఓ న్యాయమా

నిందితులను కఠినంగా శిక్షించాలి

తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు గుండవైన స్వామి డిమాండ్

వాస్తవం: పెద్దపల్లి ఆర్ సీ:



శుక్రవారం ఎమ్మెస్సార్ బట్టిలో విద్యుత్ ప్రమాదంతో ఉదయాన్నే మృతి చెందిన గొర్రెల కాపరి మల్లేష్ విష యంలో పోలీసు అధికారులు సాయంత్రం అయినప్ప టికీ ఎందుకు మృతదేహాన్ని పంచనామాకు పంపలేదు, అదేవిధంగా గ్రామస్తులందరూ అక్కడికి చేరుకున్నా కూడా ఇటుక బట్టి యజమానులు ఎందుకు చేరుకొని ప్రమాదం ఎలా జరిగిందోనని తెలుసుకోలేదు అని తె లంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు ప్రశ్నించారు. పూర్తిస్థాయిలో విద్యుత్ శాఖ ఇటుక బట్టీల నిర్లక్ష్యం వల్ల నే గొర్రెల కాపరి విద్యుత్ శాఖకు గురై చనిపోయి నట్టు గ్రామస్తులందరికీ తెలుసు అయినా పోలీస్ అధికారుల కు ఎందుకు తెలియనట్టు ఇటుకబట్టి యజమాను లపై ఎందుకు కేసు నమోదు చేయలేదు. ఒక ప్రాణం ఖరీదు 7 లక్షలు ఈ ప్రాణాన్ని మేము ఎలాగో ఇయ్య లేమని ఇటికబట్టి యజమానులు ఏడు లక్షల బేరానికి వచ్చా రు అన్నారు. కేసులు పెట్టాల్సిన పోలీసులు చోద్యం చూడడంపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్య క్షుడు గుండవైన స్వామి మండిపడ్డారు. శనివారం పెద్దప ల్లి మండలంలోని పెద్దకలువల గ్రామంలో గల తెలం గాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో మీడియా స మావేశంలో జిల్లా అధ్యక్షులు గుండవేణ స్వామి మా ట్లాడుతూ గొర్రెల కాపరి చనిపోవడానికి కారణం ము మ్మాటికి ఇటుక బట్టి యజమానుల నిర్లక్ష్యం విద్యుత్ అధికారులు తనిఖీలు చేయకపోవడమేనని అన్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ అధికారులు ఈ విద్యుత్ షాకుకు గురైన వ్యక్తికి తగు న్యాయం చేయాలని టిఆర్పి పార్టీ జిల్లా అధ్యక్షుడు వేద స్వామి కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండవేణ స్వామి,ఉపాధ్యక్షులు కాసిపేట ఉదయ్‌కు మార్ , రామగుండం ఇంచార్జి బొప్పు జస్వా,నాయకులు బూపెల్లి ప్రసాద్,పోల్దాసరి రాజయ్య,నర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపు,ప్రభుత్వ కార్యాలయాల్లో

# ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటాన్ని పెట్టాలి

బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్

వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి

పెద్దపల్లి జిల్లాలోని అన్ని రేషన్ షాపులలో,ప్రభుత్వకార్యా లయాలలో,ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటాన్ని పెట్టాలని బీజేవైఎం రాష్ట్ర నాయ కులు ఎర్రోళ్ల శ్రీకాంత్ అధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా అద నపు కలెక్టర్ అరుణ శ్రీ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. భారత్ నీ అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న, ప్రపంచంలోనే ప్రజాదరణ పొందిన మన ప్రధాని నరేం ద్ర మోదీ ని రాజకీయాలకు అతీతంగా గౌరవించాల్సిన బాధ్యత మనం దరిపై వుంది కాబ ట్టి అన్ని ప్రభుత్వ కా ర్యాలయాలలో



ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటాన్ని పెట్టాలని డి మాం డ్ చేయడం జరి గింది. అదనపు కలెక్టర్ సాను కూలం గా స్పందించారు. ఈ కార్యక్ర మంలో బీజే వైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పు కిరణ్,కుషనపల్లి మధుకర్ భగ వత్, శిలరాపు మహేష్, శివ సాయి షిండే,కుక్క ఆంజ నేయులు,అన్వేష్,వినోద్,రాజ్ పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసుల పయనం

**రోడ్డు భద్రత పోలీసుల బాధ్యత కాదు, మనందరి బాధ్యత**
**రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలి**
**మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్**

**వాస్తవం : మందమర్రి:**
మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, రహదారి భద్రతపై ప్రతి పౌరుడు అవగాహన పెంచుకోవాలని మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ పిలుపునిచ్చారు. మందమర్రి పట్టణంలోని యాపల్ ఏరియాలో సింగరేణి, రవాణా, మున్సిపల్, రెవెన్యూ, జాతీయ రహదారి అధికారుల సమన్వయంతో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ తర్వాత రోడ్డు ప్రమాదాల తీవ్రతను ప్రజలు గుర్తించాలని కోరుతూ డిసిపి భాస్కర్ మాట్లాడుతూ, “గత రెండేళ్లలో మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో 17 మంది రోడ్డు ప్రమాదాల ద్వారా చనిపోగా, కేవలం యాపల్ , అంగడి బజార్ ఏరియాలోని జాతీయ రహదారిపైనే ఈ రెండేళ్లలో ఏడుగురు మరణించారు. ఈ డేటా..ఈ ప్రదేశంలో రోడ్డు ప్రమాదాల తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తోంది. ఈ ప్రమాదాలను తగ్గించాలనే ఉద్దేశంతోనే.. ఈ రోజు ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని వివరించారు.ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కింది నిబంధనలను తప్పక పాటించాలని డిసిపి ప్రజలకు చెప్పారు. ద్విచక్ర వాహనదారులు విధిగా ఐ.ఎస్.ఐ మార్కు గల హెల్మెట్‌ను ధరించాలి. ఇది తలకు రక్షణ కల్పించి, ప్రాణాలను కాపాడుతుంది.కారులో ప్రయాణించేవారు ముందు సీట్లలోనే కాక, వెనుక సీట్లలో కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలి.మద్యం సేవించి వాహనాలు నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్) అత్యంత ప్రమాదకరం. అటువంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలను అతివేగంగా నడపకుండా, రోడ్డుపై సూచించిన నియమిత వేగంతో మాత్రమే ప్రయాణించాలి. రోడ్డు మలుపుల వద్ద, పాఠశాలల వద్ద వేగాన్ని తగ్గించాలి. మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం. తల్లిదండ్రులు బాధ్యతగా మైనర్లకు వాహనాలను దూరంగా ఉంచాలి.డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్‌లో మాట్లాడటం లేదా సందేశాలు చూడటం తీవ్ర ప్రమాదాలకు దారితీస్తుంది. దీనిని పూర్తిగా నివారించాలి. ఇతర వాహనాలను ఓవర్‌టేక్ చేసేటప్పుడు, పక్క రోడ్ల నుండి వచ్చే వాహనాలను గమనిస్తూ, అత్యంత జాగ్రత్తతో, నిబంధనల మేరకు మాత్రమే చేయాలి.రహదారి చిహ్నాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. స్థానిక ప్రజల కోరిక మేరకు, యాపల్, అంగడి బజార్ ఏరియాలో త్వరలోనే ఫుట్ ఓవర్ బ్రిడ్జి (ఎఫ్ ఓబి )నిర్మాణం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి, పోలీస్ శాఖ తరపున కృషి చేస్తామని డిసిపి ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజల సహకారం అవసరం' రోడ్డు భద్రత విషయంలో పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని బెల్లం పల్లి ఏసిపి రవికుమార్ స్పష్టం చేశారు. “రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత కాదు, ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత” అని ఆయన పేర్కొన్నారు.. వాహనదారులు, డ్రైవర్లు, విద్యార్థులకు






నిరంతరం అవగాహన సదస్సులు, కళాజాతలు నిర్వహిస్తూ.. చైతన్యం కల్పిస్తున్నాము.డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు (ఆర్ సి) ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్) వంటివి ప్రయాణ సమయంలో తప్పకుండా వెంట ఉంచుకోవాలని తెలిపారు. రహదారుల మరమ్మతులు, సైన్ బోర్డుల ఏర్పాటు, బ్లాక్ స్పాట్‌లను సరిదిద్దడం వంటి వాటి కోసం జాతీయ రహదారి, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో కలిసి పోలీస్ శాఖ సమన్వయంతో కృషి చేస్తుందని ఈ సందర్భంగా.. ఏసిపి తెలిపారు. సింగరేణి మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ ప్రమాదాల నివారణ కోసం పోలీసు వారికి ఎల్లవేళలా సహాయం చేస్తుందని, రోడ్డు భద్రత కోసం తమవంతు ప్రయత్నం చేస్తామని తెలిపారు. మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, రోడ్డు భద్రత కమిటీ సభ్యులు యాపల్ ఏరియాకు చెందిన రెండు రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు మంచిర్యాల డిసిపి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు.మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంజిత్, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, జాతీయ రహదారి అధికారులు, మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరికలు

**వాస్తవం: మంచిర్యాల జిల్లా ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజల బతుకులు మారాలంటే ,తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి రావాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ అన్నారు, శనివారం రోజున భీమవరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతూ కొన్ని సామాజిక వర్గాలే రాజకీయ ఆధిపత్యాన్ని చెలాయిస్తూ మిగతా వర్గాలను అణగదొక్కుతున్నాయని, కాబట్టి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు చైతన్యవంతమై రాజ్యాధికారం దిశగా పోరాడాలని అన్నారు, భీమారం మండలానికి చెందిన పలువురు పార్టీలో చేరడంతో వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ, సోషల్ మీడియా కన్వీనర్ మహమ్మద్ లతీఫ్, పాకాల దినకర్, దీపక్, శ్రీపతి సాయి కుమార్, పడాల శివతేజ, భీమారం మండల నాయకుల దెబ్బతి శంకర్, తగరం రాజకుమార్, పింగిలి గట్టయ్య, బండి రాజు, కాలువ మధుకర్, సయ్యద్ హకీమ్ పాషా, మీనుగు సతీష్, దండ వేన శ్రీకాంత్, మారం రమేష్ పాల్గొన్నారు



## బిజెపి ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం



**వాస్తవం: చందుర్తి:** భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మొకిలె విజేందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్మరణ స్థూపం వద్ద శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్రచారంలో భాగంగా ఆపరేషన్ సింధూర్ గురించి అవివేకంగా మాట్లాడడం తగదన్నా రు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పొంచెట్టి రాకేష్, మండల ప్రధాన కార్యదర్శి పెరుక గంగరాజు, యువ మోర్చా మండల అధ్యక్షుడు మోత్కు పల్లి రాజశేఖర్ , కిసాన్ మోర్చా మండలం అధ్యక్షుడు చింత కుంట సాగర్, సీనియర్ నాయకులు చినుముల హనుమయ్య చారి, మట్కం మల్లేశం, బందెల వెంకటేష్, బోరగాయ తిరుపతి పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్‌కు తరలి వెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు




**వాస్తవం : రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రం నుండి ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు శనివారం ఛలో హైదరాబాద్ కు తరలి వెళ్లారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి సిజెఐ బిఆర్ గోవాయి పై జరిగిన దాడిని నిరసిస్తూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నేతృత్వంలో హైదరాబాద్‌లో జరిగే నిరసన కార్యక్రమానికి బయలు దేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దయ్యాల నారాయణ మాట్లాడుతూ... గవాయి దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని సుమోటుగా కేసు నమోదు చేయాలని, లేని పక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి కట్కూరి దాసు, సింగారం గంగాధర్, దయ్యాల పెద్దులు, సిటీపాక నర్సయ్య, దయ్యాల రమేష్, కాట్కూరి స్వామి, దయ్యాల ప్రసాద్, గణేష్, లింగాల రోహిత్, సింగారం గంగారం, దయ్యాల విజయ్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి



**వాస్తవం: కాటారం**

మహాముత్తారం మండలంతో పాటు బోర్లగూడెం ప్రాంతంలో గిరిజన సహకార సంస్థల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలంటూ ప్రజా సంఘ నాయకులు డివిజనల్ మేనేజర్ వాణికి వినతి పత్రాన్ని సమర్పించారు.అదే విధంగా, బోర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గాజురాంపల్లి గ్రామ రైతులు రవాణా సౌకర్యాల లోపంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, గ్రామంలోని బొడ్రాయి నుండి చెరువు వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధుల కేటాయింపుపై ఏటూరు నాగారం ఐటీడీఏ పిఒ వినతి పత్రం అందజేశారు. అధికారులు ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్, పీకే కిరణ్, ఠాకూర్ రవీందర్ సింగ్, కోట రాజు తదితరులు పాల్గొన్నారు.






# మహిళలు, విద్యార్థినిలు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించండి

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)** మహిళలు, విద్యార్థినిలకు వేధింపులకు గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే భరోసా ఇచ్చారు.రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.....విద్యార్థినులు,మహిళలు అబద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.విద్యాసంస్థల్లోఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేళనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనేజిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# రివిజన్ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలి

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఎన్నికల అధికారి, ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ మాట్లాడుతూ...బిఎల్ఓ లు, సూ పర్ వైజర్ ల ద్వారా ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్ డి ఒ లు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, సిరిసిల్ల, వేములవాడ తహసీల్దార్లు మహేష్ కుమార్, విజయ్ ప్రకాశ్ రావు, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఎలక్షన్ సెక్షన్ అధికారి రెహమాన్ పాల్గొన్నారు.

# దళితుల ఆత్మగౌరవ నిరసనలో ఎమ్మార్పీఎస్ నాయకులు



**వాస్తవం : అడ్డగూడూరు :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై జరిగిన దాడికి నిరసనగా హైదరాబాదులోని ఇందిరా పార్కులో శనివారం జరిగిన దళితుల ఆత్మగౌరవ సభలో అడ్డగూడూర్ ఎం. ఆర్. పి. ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గూడెపు పాండు, అడ్డగూడూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సూరారం రాజు,ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్, అధికార ప్రతినిధి పనుమటి సతీష్, నాయకులు పరమేష్ గూడెపు,గూడెపు నాగరాజు,గజ్జెల్లి క్రిష్ణ,గూడెపు నరేష్ ఉన్నారు.

# మార్కండేయ గుడి వద్ద హైమాస్ లైట్స్ ఏర్పాటు



**వాస్తవం: ఎండపల్లి:** ఎండపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి వారి ఆలయం వద్ద సుమారు రూ: 200000 వ్యయంతో హైమాస్ లైట్స్ ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లైట్స్ ఏర్పాటు చేయడంలో సహకారం అందించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాజీ వెల్గటూర్ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాస రావు, మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ బషీర్, మాజీ జడ్పీటీసీ బొడ్డు సుధారాణి రామస్వామిలకు ఎండపల్లి మార్కండేయ ఆలయ కమిటీ, పద్మశాలి సంఘం తరపున అధ్యక్షులు ఆడెపు మల్లేశం,ఉపాధ్యక్షుడు మంచికట్ల మల్లయ్యా,ప్రధాన కార్యదర్శి గుర్రం శంకరయ్య,సంఘ సభ్యులు తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ప్రజల సౌకర్యార్థం దేవాలయం పరిసరాల్లో లైటింగ్ ఏర్పాటు చేయడం విశేషమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# దళితులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం

**కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి**

**వాస్తవం:ధర్మారం :**



సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయి పై జరిగిన దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు శనివారం పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు హైదరాబాద్ కి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి మాట్లాడుతూ... ఆత్మగౌరవం విషయంలో రాజు పడడం అంటే ప్రాణం లేని నిర్జీవంతో సమానమని ఆయన అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయిపై జరిగిన దాడి దేశంలోని దళిత ప్రజలం దరిపై జరిగిన దాడిగా చూస్తున్నామని ఇది దేశ ప్రజాస్వామ్యత విలువలపై, రాజ్యాంగ స్ఫూర్తిపై దాడి జరిగినట్లేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ ఇరుగురాల మహేష్, కో కన్వీనర్ అభిలాష్, ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి మద్దు నాల మల్లేశం, ఏఎంసి డైరెక్టర్ కాంపెల్లి రాజేశం, చొప్ప దండి మల్లేశం, కాంపెల్లి పోశయ్య, తాళ్లపల్లి మల్లేశం, చొప్పదండి సతీష్, నేరువట్ల మల్లయ్య, రాజయ్య, ఎదుల్ల ప్రభాకర్ పాల్గొన్నారు.



# డివిజన్ పరిధిలో కార్పొరేటర్ పర్యటన

**వాస్తవం: రాజేంద్రనగర్.**

రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవ్ పల్లి డివిజన్లో నియోజకవర్గ ఇన్చార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. శనివారం ఆయన జిహెచ్ఎంసి అధికారులు, బస్తీ వాసులతో కలిసి ప్రజాభవన్ ప్రాంతంలో జరుగుతున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అభివృద్ధి పనులు ఎలాంటి నాణ్యత లోపాలకు తావు లేకుండా జరగాలని అధికారులకు సూచించారు. పెండింగ్లో ఉన్న పనులపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, ఎన్ను శ్రీనివాసరెడ్డి, బాల్ రెడ్డి, అనిల్ గుప్తా, జంగారెడ్డి, సతీష్ రెడ్డి, స్థానిక నాయకులు, బస్తీవాసులు పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

**శంకరపట్నం : వాస్తవం :**



ఇటీవల కురిసిన అకాల వర్షాలకు శంకరపట్నం మండలంలో నష్టపోయిన రైతులను యుద్ధ ప్రాతిపదికన ఆదుకోని ప్రభుత్వపరంగా వెంటనే నష్టపరిహారం అందించాలని బిజెపి శంకరపట్నం మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో శనివారం నాయబ్ తహసీల్దారు పార్థసారథికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అన్ని గ్రామాలలో అనువైన ప్రదేశాలలో ఏర్పాటు చేసి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, అలాగే ఇప్పటికే నష్టపోయిన రైతుల నుండి నాణ్యత సాకుతో తరుగు తీయకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, నాయకులు దొంగల రాములు, జంగ జైపాల్, దాసారపు నరేందర్, కొయ్యడ అశోక్, రావుల్ల శ్రీనివాస్, చెర్ల శ్రీనివాస్, బొజ్జ సాయి ప్రకాష్, తాడవేణి రవి, మెడిశెట్టి రాజేష్ పాల్గొన్నారు.

# తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలను సర్వే చేయాలి

**బీజేపీ రామడుగు మండల అధ్యక్షులు మోడీ రవీందర్**



**వాస్తవం:రామడుగు**

ఆకాల వర్షాల లా వల్ల నష్టపోయిన దెబ్బతిన్న పంటలను సర్వే చేసి నమోదు చెయ్యాలని బీజేపీ రామడుగు మండల అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో ఏమార్వో ఆఫీస్లో నిరసన తెలిపి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మోడీ రవీందర్ మాట్లాడుతూమొంతా తుఫాన్ – అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. తడిసిన ధాన్యాన్ని తాలు తేమ లేకుండా కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కట్ట రవీందర్ , దుర్శెట్టి రమేష్ ,పూరేళ్ళ శ్రీకాంత్ , గుంట అశోక్ , అక్షయ్, ఆంజనేయులు , వేముండ్ల కుమార్ ,దయ్యాల రాజు ,రమేష్ ,కనకయ్య, శివ , శ్రీనివాస్ , భాస్కర్, రవి, తదితరులు పాల్గొన్నారు.



# మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు

**వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్**

**వాస్తవం: వవేములవాడ**

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గి తే ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా, 71 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం కోర్టులో ప్రవేశపెట్టగా 14 మంది మందు బాబులకు జైలు శిక్షలు, జరిమానాలు,57 మందికి జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్ తెలిపారు. మతద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



# ప్రజా ప్రతినిధులు నష్టపోయిన రైతులకు వాలంటీర్లుగా పనిచేయాలి

**హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి**

**వాస్తవం : చిగురుమామిడి:** వర్షాలతో నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి అన్నారు. శనివారం రేకొండ,వరదలతో నష్టపోయిన గ్రామాల్లో ప్రజలు,రైతుల వద్దకు వెళ్లి ధైర్యం చెప్పారు.సీఎం రేవంత్ రెడ్డి అన్ని రైతులను,వివిధ రకాలుగా నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు అధికార యంత్రాంగంతో చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అధికారుల తో యుద్ధ ప్రాతిపదికన గ్రామాల్లో సర్వేలు చేయిస్తున్నారని అన్నారు. ఈ ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి గీకూరు రవీందర్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం అనేది చాలా బాధాకరం అయినప్పటికీ వర్షాలు వరదలతో నష్టపోయిన రైతులను కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిటిమల రవీందర్,జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పూదరి వేణుగోపాల్, గాదెపాక సునీల్,రెంటాల లావణ్య,ఎనగందుల లక్ష్మణ్,పోతరవేణి శివాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# ఐటిఐ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

పెద్దపల్లి జిల్లా న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యం లో జిల్లా కేంద్రంలోని ఐటిఐ కళాశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్య అతిదిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ సోషల్ మీడియా లో అసభ్యకర సందేశాలు పంపడం వల్ల ఎలాంటి శిక్షలు ఉంటాయనీ,డ్రైవింగ్ లైసెన్స్ లేకుండ వాహనం నడపడం వల్ల జరిగి నష్టాల గురించి,తెలియని వాళ్ళు ఇచ్చే పార్శిల్ కవర్లు తీసుకువెళ్లడం వల్ల ఎన్డిపిఎస్ లో తెలియకుండానే ఇరుక్కొని యువత బంగారు భవిష్యత్తు పాడు చేసుకోవద్దని అన్నారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ ఎవైనా న్యాయ సలహాలు కావాలంటే 15100 కి కాల్ చేయాలని ప్రతి న్యాయస్థానంలో ఉచిత న్యాయ సహాయం అందించడానికి న్యాయసేవాదికార సంస్థ అందుబాటులో వుండాలని ప్రతి ఒక్కరు దానిని సద్వినియోగం చేస్కోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నుచ్చు శ్రీనివాస్,ఎం.శరత్ కుమార్,ఆర్.ఝాన్సీ,టి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

ఇంచార్జి జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్‌జి
హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జడ్పీ ఉన్నత
పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

వాస్తవం : వేములవాడ





రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఇంచార్జి రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేములవాడ మండలం హన్మాజీపేటలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇంచార్జి జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పీ హెచ్ సీ లో సిబ్బంది హాజరు, ఓపీ, మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది, మందులు ఇచ్చే గదిని పరిశీలించారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ మాట్లాడుతూ....గర్భిణీలు అందరు ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని, ఇక్కడ అందుతున్న సేవలు, వసతులపై అవగాహన కల్పించాలని నిరంతరం పరీక్షలు చేసి వైద్యం అందించాలని సూచించారు. సర్కార్ దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు.ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై ఆసుపత్రికి వచ్చే వారికి వివరించాలని తెలిపారు.వేములవాడ మండలం హన్మాజీపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంచార్జి జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల, సిబ్బంది రిజిస్టర్లు తనిఖీ చేశారు.తరగతి గదుల్లో విద్యా బోధనను పరిశీలించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,వైద్యాధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వశక్తితో ఆల్ ఇండియా ర్యాంక్ సాధించిన తప్పెట్ల సంధ్య

అభినందించిన దళిత సంఘాల నాయకులు

వాస్తవం : జగదేవపూర్



యుపిఎస్సి కాంబైన్డ్ జియో సైన్ లో ఆల్ ఇండియా లో 29 వ ర్యాంక్ సాధించిన దళిత విద్యార్థిని తప్పెట్ల సంధ్యను దళిత సంఘాల నాయకులు పొన్నాల కుమార్ ,తుమ్మ శ్రీనువాస్,దాసరి ఏగొండ స్వామి,చిప్పల యాదగిరిలు శనివారం నాడు జగదేవ్ పూర్ మండల్ వట్టిపల్లి గ్రామంలో ఘనంగా సన్మానించటం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ జగదేవ్ పూర్ మండల్ వట్టిపల్లి మట్టిలో పుట్టిన చదువుల తల్లి సంధ్య ఆల్ ఇండియా ర్యాంక్ సాధించటం దళిత సమాజానికి గర్వకారణ మన్నారు.తల్లి లక్ష్మీ,సత్యనారయణ పెద్ద కుతూరైన సంధ్య ను కూలీ పనులు చేస్తూ వట్టిపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదివి అంచలంచలుగా ఎదుగుతూ పాండిశ్చేరి సెంట్రల్ యూనివర్సిటిలో చదివినంతరం ఓయూ యూనివర్సిటిలో పిహెచ్ డి మెదటి సంవత్సరం చదువుతూ యూనియన్ పబ్లిక్ సర్విస్ లో ఆల్ ఇండియా ర్యాంక్ సాధించడం పట్ల తల్లి,తండ్రల కష్టాన్ని వమ్ముచేయకుండా సాధించినందుకు దళిత సంఘాల పక్షాన మనస్పూర్తిగా అభినందలు తెలిపారు.తపెట్ల సంధ్య మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేడ్కర్ చెప్పిన విధంగా బోధించు ,సమీకరించు,పోరాడు నినాదాన్ని అక్షరాల పాటించ నన్నారు.విద్యార్థులకు తల్లి,తండ్రులు ఎమి ఇవ్వకున్న చదువును ఇవ్వగలిగితే ఎద్దైన సాధించవచ్చునని తన అభిప్రాయాన్ని తెలిపారు.

# టోకెన్ల కోసం బారులు తీరిన రైతులు



నిర్మల్ : వాస్తవం

నిర్మల్ జిల్లా కేంద్రంలో సోయా కొనుగోళ్ల టోకెన్ల పంపిణీ ప్రారంభమైంది దీంతో వ్యవసాయ కేంద్రాల వద్దకు రైతులు భారీగా తరలివచ్చారు ఇబ్బందులు తలెత్త కుండా ఉండేందుకు టోకెన్ల పంపిణీ శనివారం మొదలైంది దీంతో కుబీర్ తనూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు జనసంద్రంగా మారాయి రైతులు తెల్ల వారు జమున భారీగా తరలివచ్చి కేంద్రం ముందు క్యూ కట్టారు బైంసా మండల కేంద్రంలో గత రాత్రి నుంచి అక్కడే నిద్రించి టోకెన్ల కోసం చలిలో పడికాపులు కాశారు.కుబీర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద ఉదయం నుంచి రైతుల భారీగా తరలివచ్చి క్యూ కట్టారు జనం గుమ్మి కూడదంతో తోపులాట జరిగి పలువురు రైతులు కింద పడ్డారు రద్దీ కారణంగా మహిళ రైతులు తీవ్రంగాఇబ్బంది పడ్డారు జిల్లా కేంద్రంలో ముధోల్ తనూర్ లోకేశ్వరం కుబీర్ కుంటాల బైంసా సారంగాపూర్ దిలావర్పూర్ లక్ష్మణ్ చందా మామడ నిర్మల్ సోన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు రైతులు దళారులను నమ్మి పంట నష్టపోకూడదని అధికారులు సూచిస్తున్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు
## సామాగ్రి సరసమైన ధరలకే ఇవ్వాలి



వలిగొండ : వాస్తవం

ప్రభుత్వం పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వాడే సామాగ్రిని సరసమైన ధరలకే విక్రయించాలని స్థానిక ఎంపిడిఓ జలంధర్ రెడ్డిఅన్నారు.శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జిల్లా కలక్టర్ హనుమంత రావు ఆదేశాల మేరకు ఇండ్ల నిర్మాణానికి ఉపయోగపడే సామాగ్రి సరఫరా చేసే యజమానులతో. భవన నిర్మాణ కార్మికులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణానికి ఉపయోగించే సామాగ్రి అధిక ధరలకు విక్రయించకుండా తక్కువ ధరలకు సరఫరా చేయాలని అన్నారు.ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.ఇసుక రవాణా తక్కువ ధరకు సరఫరా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ,ఏ.ఈ. కిరణ్,పోలీస్ అధికారి పురుషోత్తం, దుకాణాల యజమానులు,ఇటుక బట్టి యజమానులు,భవన నిర్మాణ కార్మికులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# మెంత తుపాన్ వాళ్ళ పంట నష్ట పోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వంఆదుకోవాలి

వాస్తవం : కొడిమ్యాల

ఇటీవల మెంత తుపాన్ రాష్ట్ర లోని రైతంగానికి పెను భారం కలిగించిందని..రాష్ట్ర ప్రభుత్వం త్వరిత గతిన కింద స్థాయి నుండి పంట నష్టపోయిన రైతులకి నష్టప రిహారం వెంటనే చెల్లించాలని..పంట కోసే ఐకేపీ– పాక్స్ సెంటర్లో రైతులు నిల్వ చేసిన ధాన్యమును వెంటనే కొనుగోలు ప్రారంభించాలని బిజెపి కొడిమ్యాల మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల తహసీల్దార్కి శనివారం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు బండ నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంకి రైతుల పట్ల చిత్త శుద్ధి లేదని..పంట నష్టం అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలని,పాక్స్ – ఐకేపీ



సెంటర్లలో వరి ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలని బండ నరసింహారెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఏలేటి నర్సింహా రెడ్డి, కొలకాని సాయి బాబా,గుంటుక అంజి.పులి తిరుపతి, బైరి హరీష్,బొక్కెన అరుణ్,రాజేశ్వర రెడ్డి,ఐట్ల రమేష్, శంకర్,సుధాకర్,బండి అనిల్ పాల్గొన్నారు.

# విద్యార్థిని చితకబాదిన టీచర్

**అసలు కారణం తెలిపిన ప్రిన్సిపాల్**

నిర్మల్ : వాస్తవం

లోకేశ్వరం మండలంలోని అమెరికా కిడ్స్ స్కూల్లో ఇరువురు విద్యార్థుల మధ్య గొడవ జరగడంతో ఒక విద్యార్థిని మరో విద్యార్థిని తల పగలగొట్టిందని ఆగ్రహం తో ఆ పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థినిని చితకబాదిన సంఘటన లోకేశ్వర్ మండలంలో చోటు చేసుకుంది వివరాల ప్రకారం హాథగామ్ గ్రామానికి చెందిన బాధిత విద్యార్థిని తండ్రి సాయన్న మండల కేంద్రంలో గల ఒక ప్రైవేట్ పాఠశాలలు ఆయన కూతురు శృతిక రెండవ తరగతి చదువుతోంది కాగా శుక్రవారం తోటి విద్యార్థితో గొడవ పడగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థినిని ఆఫీస్ రూమ్ లోకి పిలిచి తీవ్రంగా కొట్టిందని దీంతో ఆమె వీపు తీవ్ర గాయాలు కావడంతో రాత్రంతా తీవ్ర జ్వరంతో బాధపడుతూ భయాందోళనకు గురైందని ఈ సంఘటనతో స్కూలుకు వెళ్లాలంటేనే భయపడుతున్నట్లు విద్యార్థిని తల్లిదండ్రులు తెలిపారు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధి



కారులకు పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్టు విద్యార్థిని తండ్రి పేర్కొన్నాడు క్రమశిక్షణలో భాగంగానే.... ప్రిన్సిపల్తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని శృతిక తోటి విద్యార్థుని తో కొట్టుకోవడంతో తలకు తీవ్ర గాయం అయిందని క్రమశిక్షణలో భాగంగానే ఆమె చేతితో మాత్రమే కొట్టానని ఇతర పాఠశాల విద్యార్థుల కంటే తమ పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణలో ఆదర్శంగా ఉండాలని భావన తప్ప ఉద్దేశపూర్వకంగా ఎవరిని ఇబ్బంది ఇబ్బంది పెట్టాలని కాదని అని ఈ విషయాన్ని తల్లిదండ్రులు ఆలోచించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## శ్రీ మత్స్యగిరి ఆలయంలో ప్రత్యేక పూజలు



వలిగొండ : వాస్తవం

మండలంలోనివెంకటాపురంలో గలశ్రీమత్స్యగిరిలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల లో భాగంగా శనివారం రెండవరోజు విష్వక్సేన ఆరాధన,పుణ్యాహవాచనం,యాగశాల ప్రవేశం, చతుస్థానార్చన,అగ్ని ప్రతిష్ఠ, ద్వారతోరణ ధ్వజకుంభ ఆరాధన,మూర్తి కుంభారాధన,నిత్యహోమాలు,పూర్ణాహుతి, శేషవాహన సేవ,ధ్వజారోహణం,గరుడముద్దలు, బలిహరణం,నివేదన,తీర్థప్రసాద గోష్టి మొదలగు పూజాకార్యక్రమాలునిర్వహించారు.అనంతరం పాలకుర్తి కళాకారులచే ఒగ్గుడోలు,బోనాలకోలాటం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి మోహన్ బాబు, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి,ధర్మకర్తల,ధర్మకర్తలు శ అర్చకులు,సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ గుడిలో దొంగల బీభత్సం



వాస్తవం : ఎండపల్లి

ఎండపల్లి మండలం ముంజంపల్లి గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడిలో దొంగలు బీభత్సం సృష్టించారు సుమారుగా 50 వేల రూపాయల విలువ గల పుస్తె, మట్టెలు దోచుకెళ్ళినట్లు స్థానిక గౌడ కులస్తులు తెలిపారు.సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్న బసంత్ నగర్ ఎస్సై శ్రీధర్.

# నర్సింగాపూర్ డీలర్ శ్రీనివాస్ నివాసంలో 100 క్వింటాళ్ల రేషన్ బియ్యం

వాస్తవం : జైపూర్

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం నరసింగాపూర్ రేషన్ డీలర్ శ్రీనివాస్ నివాసంలో 100 క్వింటాళ్లబియ్యం. ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.ఈ విషయం సంబంధిత సివిల్ సప్లై అధికారులకు తెలిసిన పోనీ మనవాడే కదా అని ఉర్కుండి పోయినట్లు తెలుస్తోంది. గ్రామస్థాయి నుండి మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారుల వరకు రేషన్ డీలర్ శ్రీనుకు వీరాభిమానులు ఉన్నట్లు కథనాలు వెల్లడవుతున్నాయి. అందుకు నజరానాగా అధికారులకు సదరు (డీలర్) ఆసామికి సహకరించినందుకు గాను నెలకో కొంత కాసుల వర్షాలు కురుస్తున్నట్లు వాస్తలు ప్రచారంలోకి వస్తున్నాయి. వివరాల్లోకి వెళితే ఈ మధ్య మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం రామారావుపేట గ్రామ శివారులో తాటిపల్లి శ్రీనివాస్ తన కుటుంబ సభ్యుల పేరుతో సుముఖ ఆగ్రో ఇండస్ట్రీస్ పరిశ్రమను దాదాపు 26 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించినట్లు సమాచారం.ఈ పరిశ్రమకు నరసింగపురం గ్రామం నుండి వడ్లను సేకరించినట్లు తప్పుడు ధృవపత్రాలు సృష్టించి ప్రభుత్వ ప్రజాధనం ఒక కోటి 39 లక్షల రూపాయల దుర్వినియోగం చేశాడని పేర్కొంటూ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య ఆదేశాల మేరకు పౌర సంబంధాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ జైపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దానితో జైపూర్ పోలీసులు సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేశారు.ఈ చర్య వల్ల సంబంధిత రేషన్ డీలర్ శ్రీను కుటుంబం మొత్తం కనబడకుంటా పోయారు.అక్టోబర్ 29 నాడు రేషన్ బియ్యం సరఫరామంచిర్యాల పౌర సంబంధాల శాఖ కార్యాలయం గోడౌన్ ఇంచార్జ్ నరసింగ పూర్ గ్రామవాసి తాటిపల్లి శ్రీనివాస్ నివాసానికి అక్టోబర్ 29 నాడు (జాతీయ ప్రజా పంపిణీ పథకం) రేషన్ బియ్యాన్ని సరఫరా చేసినట్లు తెలుస్తోంది. సదరు రేషన్ డీలర్ శ్రీనివాస్ మంచిర్యాల జిల్లా పౌర సంబంధాల శాఖ గోడౌన్ ఈ పాస్ లో వేలిముద్ర పెట్టనపృటికీ దాదాపు 100 కింటోళ్ల బియ్యాన్ని పంపించడం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. గోడౌన్ ఇంచార్జ్కి రేషన్ డీలర్ శ్రీనివాస్ పై అంత ప్రేమేంటో ఏడు కొండల వాడికే ఎరుక.చరవానికి అధికారి స్పందన కరువు నర్సింగా పూర్ రేషన్ డీలర్ తనకు సరుకులు పంపాలని కార్యాలయానికి వెళ్లి చెప్పనప్పటికీ జిల్లా సివిల్ సప్లై అధికారులు నేరుగా ఇంటికి పంపించి బియ్యాన్ని దంపు చేయించిన అంశంపై వివరాలు తెలుసుకునేందుకు మంచిర్యాల గోడౌన్ ఇంచార్జ్



అమృత్ కుమార్ కు చరవాణి ద్వారా మహా దినపత్రిక పలుమార్లు సంప్రదించగా అధికారి స్పందించడం లేదు. జిల్లా అధికారులు దృష్టి సారించాలి.ఈ అక్రమ బియ్యం నిలువపై సంబంధిత మంచిర్యాల జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారులు దృష్టి సారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. తిమ్మిని బమ్మి, బమ్మిని తిమ్మి చేయడంలో డీలర్ శ్రీనుది అందవేసిన చెయ్యని జిల్లా వ్యాప్తంగా విమర్శలు ఉన్నాయి. ఇదివరకు సదరు వ్యక్తిపై ఏసీబీ రైడ్స్ జరిగినట్లు కథనాలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలకు చెందవలసిన 100 కింటోల్ల బియ్యం మాయమైతే ఎవరు బాధ్యత వహిస్తారో వేచి చూడాల్సిందే.

# తిరుమలగిరిలో 24/7 అందుబాటులో బెల్టు షాపులు

**మద్యం ప్రియులకు కిక్కునిస్తున్న అదనపు ధరలు**

**వాస్తవం : తిరుమలగిరి**

తిరుమలగిరి మున్సిపాలిటీలో, మండల పరిధిలోని ఆ యా గ్రామాలలో మద్యం 24/7 అందుబాటులో దొరుకుతుందనేది వాస్తవం. ఈ బెల్టు షాపుల వ్యవహారం గత కొన్నేళ్లుగా అత్యంత తీవ్రమైన సామాజిక సమస్యగా మారింది. ఎటువంటి అధికారిక అనుమతులు లేకున్నా బెల్ట్ షాపులకు వైన్స్ షాప్ నిర్వాహకుల నుండి గట్టి ప్రోత్సాహం ఉంటుంది. మీ దగ్గరికి ఎవరు రారు మేము చూసుకుంటాం అని భరోసానిస్తున్నారు. ఒక్కో బీరుపై రూ 10, మద్యం బాటిల్ పై రూ 10, 30 వసూలు చేస్తున్నారు. బెల్టు షాపు నిర్వాహకులు వినియోగదారుల నుంచి ఒక్కో సీసాపై రూ 30-50 అదనంగా వసూలు చేస్తున్నారు. వైన్స్ నిర్వాహకుల అండతో గల్లీకో బెల్ట్ షాపు పుట్టుకొస్తున్నాయి. తద్వారా పేద, మధ్యతరగతి ప్రజల జీవితాల్ని దెబ్బతీస్తున్నాయని మేధావులు అభిప్రాయపడుతున్నారు. ఇది కేవలం మద్యం అమ్మకమే కాదు గ్రామాల భవిష్యత్తును బలి తీసుకుంటున్న ఆర్థిక దోపిడీగా చెప్పొచ్చు. గ్రామాలలో కొన్నిచోట్ల కిరాణం షాపులే బెల్ట్ షాపులుగా ఉన్న పరిస్థితి. ఇక్కడ ఏ టైంలో నైనా మద్యం దొరుకుతుంది. రోజువారి కూలీలు, రోజంతా కష్టపడి సంపాదించిన డబ్బంతా సగం కూలి పైసలు బెల్ట్ షాపు లలో ఖర్చు చేస్తున్నట్లు మద్యం ప్రియులు కొంతమంది తెలిపారు. తద్వారా పిల్లలకు పుస్తకాలు, బట్టలు కొనలేకపోతున్నామని, ఏదేమైనా మద్యం త్రాగడం మాత్రం ఆపలేకపోతున్నామని తెలిపారు. 24/7 బెల్ట్ షాపులు తెరిచే ఉంచడంతో ప్రజలు అధికంగా మద్యం త్రాగడం వల్ల కాలేయ వ్యాధులు, గుండె జబ్బులు, రక్తపోటు, కిడ్నీ సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయనడంలో ఆశ్చర్యం లేదు. ఒకవైపు ఆరోగ్య సమస్యలు, మరోవైపు కుటుంబ కలహాలు, రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నష్టాలన్నీ బెల్ట్ షాపుల వల్లనే వస్తున్నాయని ప్రజలు తెలుపుతున్నారు. ఈ బెల్టు షాపుల వలన యువకులు పనులు మానేసి, సోమరితనంగా మారి, మద్యానికి బానిసై దేనికి పనికి రాకుండా పోతున్నారని, మద్యం మత్తులో చిన్న, పెద్ద గొడవలు, బెల్ట్ షాపులో తాగి రోడ్డు పక్కనే కుప్పకూలి చనిపోయిన సంఘటనలు అనేకం.గ్రామాల్లోని బెల్ట్ షాపులను కట్టడి చేయకపోతే గ్రా




మీణ సమాజం మొత్తం పతనమౌతుందని నిపుణులు సూచిస్తున్నారు. సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి స్థిరమైన పరిష్కారం చేస్తే తప్ప ఈ పరిస్థితులు మారే అవకాశం లేదని,తక్షణమే ఈ బెల్ట్ షాపులను మూసివేయాలని,ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

# పచ్చని సంసారాల్లో..చిచ్చులు పెడుతున్నారు సార్

**కుటుంబ అవసరాలను ఆసరాగా చేసుకుంటున్న తీరు, ప్రభుత్వ స్కీముల ఆశ చూపి,లేని సంబంధాలకు తినలేపుతున్నారంటున్న ప్రజలు**

**వాస్తవం : మందమర్రి**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో...నాటి- నేటి ప్రభుత్వాల హయాంలో.. ప్రభుత్వ పథకాలను పట్టణ ప్రజలకు ఇప్పిస్తామని ప్రలోభాలు పలుకుతూ.. కేవలం కొంతమంది గల్లీ లీడర్లు, పట్టణానికి చెందిన ఆశావాహులకుఈ పథకం ఇప్పిస్తాం..ఈ పథకం ఇప్పిస్తామంటూ. .మాయ మాటలు చెబుతూ..పట్టణానికి చెందిన కొంతమందిని ప్రలోభాలకు గురిచేస్తూ..లేని సంబంధాలకు తెర లేపుతున్నారని ఇటీవలి కాలంలో పట్టణ ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.ఈ గల్లీ లీడర్ల గలీజ్ ప్రవర్తన వల్ల, పట్టణంలోని కొన్ని కుటుంబాలు అతలాకుతలం అవుతున్నాయి,కుటుంబంలో కలతలు ప్రారంభమై ..ప్రస్తుతం ..ఆ కుటుంబాలు కూలిపోయే పరిస్థితి దాపురించిందంటున్నారు వివిధ కాలనీవాసులు.అంతేకాకుండా..ఈ లీడర్ల వింత చేష్టల వల్ల భారీ మూల్యం చెల్లించవలసి వస్తుందని తన పట్టణ మేధావులు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ స్కీములు ఇప్పిస్తామని మాయ మాటలు చెప్పి, వారి ఇంటికి నాలుగు సార్లు వస్తూ..పోతూ.. ఆ కుటుంబాన్ని నలుగురి ముందు నవ్వులపాలు చేస్తున్నారంటున్నారు పట్టణ ప్రజలు. సాఫీగా సాగిపోయే పచ్చని సంసారాల్లో చిచ్చులు పెట్టి కుటుంబ వ్యవస్థను కూలదోచాలని చూస్తున్నారు కొందరు నీచ సంస్కృతి కలిగిన లీడర్లు అంటున్నారు ప్రజానీకం.దీనివల్ల కేవలం ఎదుటివారి కుటుంబమే, కాకుండా.. తమ కుటుంబం కూడా.. మనశ్శాంతి కి దూరమై ..విపరీత చిక్కుల్లో చిక్కుకుంటుందనే.. చిన్న సత్యాన్ని మర్చిపోతున్నారు,లీడర్ అంటే.. పట్టణ ప్రజలందరికీ ఉత్తమ సేవలు అందించి,అందరికీ మోడల్గా ఉండాలి కానీ.. నేడు కొంతమంది లీడర్లు తప్పుడు పనులు చేస్తూ తమ తప్పును ఎవ్వరు చూడట్లేదు అనుకుంటూ.. భ్రమలో బతుకుతున్నారు.సంఘంలో ఒక మంచి నాయకుడిగా ఉన్నప్పుడు 10 మందికి ఆదర్శంగా ఉండాలి, తను తప్పు చేస్తూ.అందర్నీ అదుపులో ఎలా పెట్టగలడు అనే. .చిన్న లాజిక్కును మిస్ అవుతూ.. ఇతరుల కుటుంబాన్ని ,తన కుటుంబాన్ని మానసికంగా..ఇబ్బందుల్లోకి నెడుతూ..తన పిల్లల ముందు, భార్య ముందు, తోబుట్టువుల ముందు,సంఘం ముందు తలదించుకునే పనులు చేస్తున్నాడు నేటి లీడర్, ఇది ఏ రాజకీయ పార్టీ వ్యవస్థకు గానీ.. తన రాజకీయ భవిష్యత్తుకు గాని.. దోహదపడే విషయమే కాదు.తన పతనానికి తప్ప,లీడర్ అన్నప్పుడు 100 మంది,100 సమస్యలతో తమ వద్దకు వస్తారు. వారి ఇబ్బందులు చెప్తారు. దాన్ని ఆసరాగా.. చేసుకుని ,వారితో అనవసర సంబంధం మొదలు పెడతారా..? ఇది ఎంతవరకు కరెక్టు అంటున్నారు పట్టణ ప్రజలు, ఇంటికి రమ్మన్న కర్మానికి , ఆ ఇంటి ఉనికికే ఎసరు పెడతారా..?ఇది ఎంతవరకు సమంజసం ఆలోచించుకోవాలంటున్నారు పట్టణ ప్రజలు, మీరు చేసే తప్పిదాల వల్ల..మీరు చూసే చూపుల వల్ల, చేసే విపరీత చేష్టల వల్ల,స్త్రీ -పురుష భేదం లేకుండా..సబ్బండ వర్గాల ప్రజ



లు రాజకీయాల్లోకి స్వేచ్ఛగా రాగలరా ..?ఈ నవ సమాజ నిర్మాణానికి వీరు ఏం సూచిస్తున్నారు?ఇలాంటి తప్పిదాలు చేసే లీడర్లు ఇప్పటికైనా.. తమ కుటుంబాలను సక్కదిద్దుకొని ,చేతనైతే ఇతర కుటుంబాల బాగుకు కృషి చేయాలి కానీ.. ఇలా మంది కుటుంబాలను కూల్చకూడదు, అది మహా పాపం,అది మీ పిల్లలకు శాపంగా మారుతుందని పలువురు మేధావులు చెప్తున్నారు. ఇలాంటి నీచమైన ప్రవర్తన కలిగిన కొంతమంది చెడు ప్రవర్తన కలిగిన లీడర్ల వల్ల, పదిమందికి మంచి చేయాలనే ఆలోచన కలిగిన లీడర్ల ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుంది.అంతేకాకుండా.. కుటుంబ కలహాలు తలెత్తి అత్యాకాండకు దారి తీసే ప్రమాదం పొంచి ఉంది. అందువల్ల ముందస్తు చర్యగా..పట్టణ పోలీసు అధికారులు, ఉన్నత రాజకీయ నాయకులు, ఇలాంటి వారిపై నిఘా..ఉంచి,తగిన చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన వివిధ కాలనీల మహిళలు,విద్యావేత్తలు,మేధావి వర్గం,పలు పార్టీల రాజకీయ నాయకులు,కుల సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు.

# వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్‌కి బిజెపి వినతి**

**వాస్తవం : సిరిసిల్ల**

భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శిలు సిరికొండ శ్రీనివాస్,పొన్నాల తిరుపతిరెడ్డిలు రాజన్న సిరిసిల్ల జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని కోరుతూ శనివారం జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ కు వినతిపత్రం సమర్పించారు.జిల్లాలో కురిసిన అకాల వర్షంతో వరి ధాన్యం కుప్పలు పూర్తిగా తడిసినందున,వాతావరణం కూడా రైతులకు అనుకూలంగా లేదని,కాబట్టి రైతులకు టార్పాలిన్ కవర్లను ప్రభుత్వం ద్వారా అందజేయాలని,మ్యాచర్ కండిషన్ లేకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, రైతులకు నష్టం కాకుండా చూడాలని కోరారు . ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు చిర్రం తిరుపతి, మేడిశెట్టి బాలయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఓ రైతన్న చేతికి అందిన పంట నేల పాలాయే

**ఆరుగాలం కష్టం చేసిన నీ శ్రమ మొంథా తుఫానుకు వృధా**

**వాస్తవం : సిద్దిపేట ప్రతినిధి**



సిద్దిపేట జిల్లాలో రైతన్నలు ఆరుగాలం కష్టపడి నాట్లు వేసి కలుపు తీసి ఎరువులు చల్లి రైతన్న పైరును కోత కచ్చే దిశగా శ్రమించి ఆరుగాలంకష్టపడ్డాడు. వడ్లగింజలను యంత్రంతో కోసే తరుణంలో మెంతా తుఫాను వచ్చి నీటిపాలు చేసేనా వడ్లను కుటుంబ యజమాని ఇంటికి తీసుకువచ్చి గాజెలు నింపి ఆరు నెలల ఆహార ధాన్యాన్ని నిలువకుంచే రైతన్న భార్య పిల్లలు కుటుంబ సభ్యులు సంబరపడిపోయేది. అలాంటిది మెంత తుఫాను తాకిడికి రైతన్న తో పాటు కుటుంబ సభ్యులు తిండి గింజలు లేక విలవిలలాడుతున్న తరుణం కూలీల కొరత,మందు బస్తాల కొరత నుండి గట్టెక్కిన రైతన్న వరి కోసుకొని గట్టెక్కుతానుకున్నా రైతన్న తుఫాను తాకిడికి కన్నీరు పర్యంతమయ్యాడు పెట్టుబడుకులకు తెచ్చిన అప్పులు ఎట్లా తీర్చాలని ఆలోచనలో పడి ఏమి చేయాలో తోచక నెత్తి పట్టుకున్నాడు. ప్రభుత్వం కొద్దిపాటి నష్టపరిహారం ఇవ్వడంతో పెద్ద మొత్తంలో అప్పులు తెచ్చిన వాటిని ఎలా తీర్చాలని దిగులు చెందుతున్న రైతన్న ఏదిఏమైనా రైతన్నకు పెద్ద మొత్తంలో నష్టపరిహారం చెల్లించినట్లయితే కొంచెం ఉపశమనం కలుగును.

# వర్షాలతో నష్టపోయిన పంటల వివరాలు నమోదు చేయాలి

**తహశీల్దారు ఎం రమేష్**

**వాస్తవం : చిగురుమామిడి**



భారీ వర్షాలు వరదలతో దెబ్బతిన్న పంటలు,ప్రతి రైతు వివరాలు నమోదు చేయాలని తహశీల్దార్ ఎం రమేష్ మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు.శనివారం రామంచలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు దెబ్బదిన్న పంటలను పరిశీలించారు.గ్రామానికి చెందిన బొమ్మగళ్ళ మల్లవ్వ వరి పంటను పరిశీలించారు.రైతులు ఎవరు అధైర్య పడద్దని నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.గ్రామానికి చెందిన నాయకులు దొబ్బల బాబు మంత్రి పొన్నం ప్రభాకర్ కు పరిస్థితిని ఫోన్ ద్వారా వివరించారు.వెంటనే స్పందించిన మంత్రి తహశీల్దార్ ఎం రమేష్ కి ఫోన్ చేసి మాట్లాడారు.జరిగిన నష్టం గురించి తెలుసున్నారు.ఈ సందర్భంగా వారి వెంట ఆర్ఐ తార, మాజీ సర్పంచ్ పేరాల తిరుపతిరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు దొబ్బల బాబు,వెల్దండి వేణు,కంటే శ్రీనివాస్ దాసరి రవి,ఏఈఓ ప్రణయ్,జిపిఓ కొమురయ్య, తదితరులు ఉన్నారు.

# ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్య తీసుకోవాలి

**టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**

**వాస్తవం : జూబ్లీహిల్స్**



ఉప ఎన్నిక లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వి. నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవబోతున్నారు అని టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం యూసఫ్ గూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఐదు వేలు తీసుకోండి బిఆర్ఎస్ కి ఓటేయండి కేటీఆర్ మాట ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్య ఎలక్షన్ కమిషన్ తక్షణమే కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేశాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, శివసేన రెడ్డి,ఈ.అనిల్,ఝాన్సీ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కావేరి విత్తన సంస్థను సందర్శించిన వ్యవసాయ కళాశాల విద్యార్థులు

**శంకరపట్నం : వాస్తవం**



శంకరపట్నం మండలం లోని కావేరి విత్తన సంస్థను శనివారం బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల జిల్లెళ్ళలోని వ్యవసాయ కళాశాల చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సందర్శించారు.ఈ సందర్భంగా విత్తన ఉత్పత్తి,ప్రాసెసింగ్,ప్యాకింగ్,క్వాలిటీ, నిల్వ, పంపిణీ వంటి వివిధ అంశాలను విద్యార్థులు నేరుగా పరిశీలించారు.డా. పి.మధుకర్ రావు,సహాయ ఆచార్యులు (అగ్రనమీ) మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని స్వంతగా వ్యవసాయ అనుబంధ సంస్థలు ఏర్పాటు చేసుకోవాలి అని సూచించారు. విద్యార్థులు కొత్త కొత్త నైపుణ్యాలు నేర్చుకుని అభివృద్ధి చెందాలని తెలిపారు.ఈ సందర్భన లో వ్యవసాయ కళాశాల సహాయ ఆచార్యులు డా.సాయి కుమార్,డా.సతీష్,డా.సంపత్ కుమార్,డా.మధుకర్,అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.సంపత్,విద్యార్థులు పాల్గొన్నారు.

**ఇందిరమ్మ ఇండ్లకు సిమెంట్,స్టీల్**

# తక్కువ ధరకే విక్రయించాలి

**ఎంపీడీఓ శంకరయ్య**



**వాస్తవం : అడ్డగూడూరు**

ప్రభుత్వం పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వాడే సిమెంట్,స్టీల్ ఇతర సామాగ్రిని తక్కువ ధరలకే విక్రయించాలని ఎంపీడీఓ శంకరయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఇండ్ల నిర్మాణానికి ఉపయోగపడే సామాగ్రి సరఫరా చేసే యజమానులతో, భవన నిర్మాణ కార్మికులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆదేశాల మేరకు ఇండ్ల నిర్మాణానికి ఉపయోగించే సామాగ్రిని అధిక ధరలకు విక్రయించకుండా తక్కువ ధరలకు విక్రయించాలని, ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇసుక రవాణా తక్కువ ధరకు సరఫరా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషగిరి రావు,ఎంపీఓ ప్రేమలత,ఏ ఎస్ ఐ ఈశ్వర్, స్టీల్,సిమెంట్ దుకాణాల యజమానులు,భవన నిర్మాణ కార్మికులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# తిగుల్ విద్యార్థికి గోల్డ్ మెడల్



**వాస్తవం : జగదేవపూర్**

జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామానికి చెందిన కోన్యాల బాల్ రెడ్డి కుమారుడు అనిష్ రెడ్డి కళాశాల లో టాపర్ గా నిలిచి గోల్డ్ మెడల్ అందుకున్నారు. కేరళ రాష్ట్రంలోని కొట్టాయం ట్రిబుల్ ఐటి కళాశాల లో బిటెక్ కంప్యూటర్ సైన్స్ లో అనిష్ రెడ్డి ప్రతిభ చాటి కళాశాల టాపర్ గా నిలిచారు. శనివారం కళాశాల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్ పర్సన్, పద్మశ్రీ అవార్డు గ్రహీత విజయలక్ష్మి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థి మాట్లాడుతూ గోల్డ్ నేలలు అందుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు.

**దళిత ఆత్మగౌరవ ర్యాలీకి**

## తరలి వెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**వాస్తవం : ఎండపల్లి**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయి పై దాడిని నిరసిస్తూ హైదరాబాదులో నిర్వహించిన దళితుల ఆత్మగౌరవ ర్యాలీకి ఉమ్మడి వెలగటూరు మండల అధ్యక్షుడు చెన్న కుమారస్వామి మాదిగ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



# ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్

## గందరగోళం సృష్టించేందుకే సీఎం వ్యాఖ్యల వక్రీకరణ: దుద్దిళ్ల

**వాస్తవం : జూబ్లీహిల్స్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మెజారిటీని పెంచుకునేందుకు కాంగ్రెస్ పనిచేస్తుంటే.. బీజేపీ, బీఆర్ఎస్ మాత్రం తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు పోటీ పడుతున్నాయని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ధ్వజమెత్తారు. స్వార్థ రాజకీయాల కోసం బీఆర్ఎస్, బీజేపీ అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి కాంగ్రెస్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డిగూడలోని శాలి వాహననగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో మీడియాతో ఆయన మాట్లాడారు.. ప్రజలకు మంచి చేసే ఏ ఒక్క ప్రధాన సంక్షేమ పథకాన్ని కాంగ్రెస్ సర్కారు ఆపబోదని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి యుద్ధం చేసి గెలిచిన చక్రవర్తిలా



ఫీల్ అవుతున్నారని కేటీఆర్ విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 'నేను రాజు కాదు అని ప్రజల సొమ్ముకు ధర్మకర్తను మాత్రమే' అని ఎన్నో సార్లు రేవంత్ స్పష్టం చేశారని గుర్తుచేశారు. ప్రతిపక్షాల జూటా మాటలు నమ్మి మోసపోవద్దని, ప్రజల ఆశలు, ఆకాంక్షలే అజెండాగా ముందుకెళ్తున్న ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన మాదిగ దండోరా, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా, టీఎమార్పీఎస్, ఓయూ టీజీఆర్ఎస్ఏ తదితర దళిత సంఘాల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో కార్తిక దీపోత్సవం




**వాస్తవం :అందోల్**

కార్తీక మాసం పురస్కరించుకొని అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో కార్తిక దీపోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతీ ఏడు మాజీలు గాని ఈ ఏడు కూడా పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా హరి హరీశ్వర అంబిక శివయోగి దుద్యాల మఠం పీఠాధిపతి తమ అనుభవ సూక్తులు వినిపించారు. అన్ని దేశాలలో కెల్లా ఆధ్యాత్మిక చింతన కలిగిన దేశం మన భారతదేశం అని ఉద్ఘాటించారు. అనంతరం భక్తులు ధార్మిక సేవ సభ్యులు దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సేవా సమితి సభ్యులు జోగిపేట పట్టణ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

SRK
GREEN ENERGY

# బీజేపీ, బీఆర్ఎస్‌లది కుమ్మక్కు రాజకీయం

**వారి మధ్య రహస్య ఒప్పందం**
**డిపాజిట్ పోగొట్టుకునైనా**
**బీఆర్ఎస్‌ను గెలిపించాలని బీజేపీ యత్నం**
**కేసీఆర్-మోదీ ఓవైపు.. రాహుల్-రేవంత్ మరోవైపు**
**కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి**
**మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది**
**జూబ్లీహిల్స్ ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్ : బీఆర్ఎస్, బీజేపీ మధ్య రహస్య ఒప్పందం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేంద్రంలో బీజేపీకి, రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ఓట్లు వేయించడమే ఆ ఒప్పందమన్నారు. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్‌లో బీజేపీ తమ డిపాజిట్ పోగొట్టుకొని బీఆర్ఎస్‌ను గెలిపించే ప్రయత్నం చేస్తోందన్నారు. మొదటి రోజు కేటీఆర్, రెండోరోజు కిషన్‌రెడ్డి మాట్లాడతారని, వీరిద్దరికీ ఫామ్‌హౌజ్‌లో కూర్చున్నాయన నీతులు చెబుతున్నారని తెలిపారు. వీరి కుమ్మక్కు రాజకీయాలపై ప్రజలు ఆలోచన చేయాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా శనివారం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌తో కలిసి నగరంలోని బోరబండ, ఎర్రగడ్డలో సీఎం రేవంత్‌రెడ్డి రోడ్ షో నిర్వహించారు. బోరబండ చౌరస్తా, ఎర్రగడ్డలోని బీశంకలాల్‌నగర్‌లో కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. ప్రస్తుత పోటీ మాగంటి సునీత, నవీన్‌యాదవ్‌ల మధ్య కాదని, కేసీఆర్, మోదీ ఒకవైపు, రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి మరోవైపుగా జరుగుతున్న పోటీ అని తెలిపారు. "మూడుసార్లు బీఆర్ఎస్ వాళ్లకు అవకాశమిచ్చారు. మూడుసార్లు పార్లమెంట్‌లో బీజేపీ వాళ్లకు అవకాశమిచ్చారు. ఈ ఒక్కసారి నన్ను నమ్మండి.. ఒక్క అవకాశమివ్వండి. నవీన్‌యాదవ్‌కు ఓటు వేయండి. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత, మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది. నగరంలో ఏ పని చేయాలన్నా నా వెంట ఉండి.. నాతోపాటు పరుగెత్తేటోడు రావాలి" అని ఓటర్లనుద్దేశించి రేవంత్ అన్నారు. జూబ్లీహిల్స్‌లో గతంలో ఎప్పుడూ సమస్యలు లేవన్నట్లుగా, ఇప్పుడే సమస్యలు వచ్చినట్లుగా బీఆర్ఎస్ నేతలు ఈ ప్రాంత ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని సీఎం రేవంత్ మండిపడ్డారు. ఈ ప్రాంతంతో సీసీ రోడ్లు లేకపోవడానికి, తాగునీరు రాకపోవడానికి, ఇళ్లపై ఎక్స్‌టెన్షన్ వైర్లు ఉండడానికి పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కారణం కాదా? అని ప్రశ్నించారు. మెట్రోరైలు, ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్‌పోర్టు, హైటెక్ సిటీని కాంగ్రెస్ తీసుకొచ్చిందని, హైదరాబాద్‌లో వైఎస్సార్, చంద్రబాబు చేసిన అభివృద్ధి తప్ప.. కేసీఆర్ ఏమి చేశారో చెప్పాలని అన్నారు. మైనారిటీల గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు ఉందా? అని ప్రశ్నించారు. చెల్లెలు సునీతమ్మను గెలిపించి కన్నీళ్లు తుడవాలంటూ కేటీఆర్ మాట్లాడుతున్నారని, ఆయన తీరు సొంత చెల్లెలికి అన్నం పెట్టలేదుగానీ.. చిన్నమ్మ బిడ్డకు బంగారు గాజులు చేపిస్తా అన్నట్లుగా ఉందని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తోడబుట్టిన చెల్లెలికి ఆస్తి ఇవ్వాల్సి వస్తుందని ఇంట్లో నుంచి బయటకు పంపించారని ఆరోపించారు. "నాన్న సంపాదించిన వేల కోట్ల అక్రమ ఆస్తుల్లో వాటా ఇవ్వాల్సి వస్తుందని ఇంట్లో నుంచి వెళ్లగొట్టావు. అలాంటి నువ్వు.. మాగంటి సునీతమ్మను మంచిగా చూసుకుంటావా.? సునీతమ్మను ముందర నిలబెట్టి ఓట్లు వేయించుకొని గెలవాలని ప్రయత్నం చేస్తున్నారు. సిగ్గుంటే మీ చెల్లెలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పు" అని రేవంత్ అన్నారు. ఇక్కడ మట్టి ఉంది, బురద ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అంటున్నారని, మరి రెండుసార్లు కేంద్ర మంత్రి అయ్యి మట్టితీసి సీసీ రోడ్డు వేసేందుకు నిధులేమైనా తెచ్చారా? అని రేవంత్ ప్రశ్నించారు. పోలింగ్‌కు ఇంకా పది రోజుల సమయం ఉందని, ప్రధాని మోదీ దగ్గరికెళ్లి ఏమి తెస్తారో తీసుకురావాలని సవాల్ విసిరారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కిషన్‌రెడ్డి బట్టలు చించుకుంటున్నారని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఆయనకేం బాధ? ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? అని ప్రశ్నించారు. మంత్రి పదవేమన్నా కిషన్‌రెడ్డి బాబు జాగీరా? అని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మంత్రి అజారుద్దీన్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ పాల్గొన్నారు.